క్లుప్తంగా

4 వరకు దోస్త్ స్పెషల్ డ్రైవ్

చండూరు : చండూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2023–24 విద్యా సంవత్సరంలో అడ్మిషన్లు పొందేందుకు దోస్త్ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా సెప్టెంబర్ 4 వరకు సమయం ఉందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నర్సింహ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. బీఏ, బీకాం (కంప్యూటర్) కోర్సుల్లో మిగిలిన సీట్లలో అడ్మిషన్లకు విద్యార్థులు కళాశాల లో సంప్రదించాలన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

నకిరేకల్ : తెలంగాణ సారధి కళాకారులకు 30 శాతం పీఆర్‌సీ ఇస్తూ ఉత్తర్వులు జారీ చేయడాన్ని హర్షిస్తూ నకిరేకల్‌లో కళాకారులు సీఎం కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సారధి కళాకారులు గోసంగి ధనశేఖర్, రాయిరాల వసంత, పిండిపోలు సంధ్యారాణి, ఎస్‌కె. లతీఫ్, బందెల మల్లిక, సిరిపంగి రాధ, పల్స నిర్మల, ఈర్ల సాయి, వరికుప్పల జానకమ్మ, పాల్గొన్నారు.

వైశ్యబంధు ప్రకటించాలి


నినాదాలు చేస్తున్న కమిటీ సభ్యులు

నల్లగొండ టౌన్ : ఆర్యవైశ్య ఫెడరేషన్ ఏర్పాటు చేసి వైశ్య బంధు ప్రకటించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఆర్యవైశ్య సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. గాంధీ పార్కు నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైశ్య వికాస వేదిక చైర్మన్ కాచం సత్యనారాయణ, గార్లపాటి జితేందర్, ఎల్‌వీ కుమార్, పసుపర్తి మల్లికార్జున్, కోటగిరి దైవాదీనం, భూపతిరాజు, నల్లగొండ అశోక్, వనమా మనోహర్, ఓంప్రసాద్, కాసం శేఖర్, శ్రీకాంత్, శ్రీనివాస్, రాము, కర్నాటి నగేష్, ఓరుగంటి పరమేష్, బండారు వెంకటేశ్వర్లు, నరేందర్, భాగ్య, దీప్తి, గోవర్ధర్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

నకిరేకల్ : మీ సేవ నిర్వాహకుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నకిరేకల్‌లోని తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం మీ సేవ నిర్వాహకుల సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ ప్రసాద్‌నాయక్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గిరి, క్రాంతి, బ్రహ్మదేవర రవిశంకర్, సంతూరెడ్డి ఉన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

కనగల్ : మండల పరిధిలోని అమ్మగూడెం గ్రామంలో నిర్మించనున్న ముత్యాలమ్మ ఆలయానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పిల్లి రామరాజు మంగళవారం శంకుస్థాపన చేసి రూ.1,00,116 విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ యేరెడ్ల సరస్వతిసుధాకర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రచార కార్యదర్శి మండలి పరమేష్, బీఎస్పీ మండలాధ్యక్షుడు నరేందర్, జైశంకర్, రవీందర్, మాచర్ల వెంకటయ్య, ఇరుగు వినోద్, కుందూరు కోటిరెడ్డి, మాచర్ల శ్రీను, ఇరుగు యాదయ్య, గోగు సత్యమయ్య, సింగం ఏడుకొండలు పాల్గొన్నారు.

బాలల హక్కులను హరించొద్దు


అవగాహన కల్పిస్తున్న అధికారులు

మునుగోడు : బాలల హక్కులను హరించొద్దని, మేజర్లు అయ్యేవరకు వారిని పనిలో పెట్టకుండా విద్యా బుద్ధులు నేర్పించాలని ఇప్పర్తి సర్పంచ్ బొజ్జ సుజాత కోరారు. మండలంలోని ఇప్పర్తి గ్రామంలో మంగళవారం బాలల పరిరక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ ఆడ పిల్లలకు బాల్య వివాహాలు చేయొద్దని, బాల్య వివాహాలు చేసినవారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ భీమనపల్లి సైదులు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సరస్వతి, సీహెచ్‌ఓ రమాదేవి, ఏఎన్ఎం స్వరూప, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రీయ ఏక్తా పర్వ్ పోటీలు ప్రారంభం


వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు

రామగిరి(నల్లగొండ): జిల్లా కేంద్రంలోని కేంద్రీయ విద్యాలయంలో రాష్ట్రీయ ఏక్తా పర్వ్ కార్యక్రమం మంగళవారం ప్రారంభమైంది. మూడు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో మొదటి రోజు గ్రూప్, క్లాసికల్, ఫోక్ డ్యాన్స్‌లతో పాటు ఏకపాత్రాభినయం పోటీలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ జి.శ్రీనివాసులు, ఉమెన్స్ కళాశాల ప్రొఫెసర్ టి.భాస్కర్‌రెడ్డి పోటీలను ప్రారంభించారు.

మూడు దశాబ్దాలుగా గుడిసెల్లోనే..


నకిరేకల్‌లోని వడ్డెర కాలనీ


కాలనీలో పూరి గుడిసెల ఎదుట చిన్నారులు

- దుర్భరంగా వడ్డెర కాలనీవాసుల జీవనం
- పక్కా ఇళ్ల కోసం ఎదురుచూపులు

నకిరేకల్ : రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబాలు వారివి. పనికి వెళితే వచ్చిన డబ్బులతో నాలుగు మెతుకులు తింటూ జీవనం కొనసాగిస్తున్నారు వారు. దానికితోడు కాలనీలో అరకొర వసతుల మధ్య నివసిస్తున్నారు. నకిరేకల్ మున్సిపాలిటీలోని ఒకటో వార్డు మార్కెట్ రోడ్డులో ఉన్న వడ్డెర కాలనీలో ప్రజల పరిస్థితి దుర్భరంగా ఉంది. ఈ కాలనీలో సుమారు 50 కుటుంబాలపైనే నివాసం ఉంటున్నారు. మొత్తం 150 మంది జనాభా ఉన్నారు. వీరందరూ కూడా గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తున్నారు.

గుడిసెల్లోనే జీవనం

వడ్డెర కాలనీ ప్రజలు మూడు దశాబ్దాల నుంచి గుడిసెల్లోనే జీవనం సాగిస్తూ కాలం వెళ్లదీస్తున్నారు. వీరికి సొంత ఇంటి స్థలాలు లేకపోవడంతో ఇతరుల భూముల్లోనే గుడిసెలు వేసుకుని దుర్భర జీవనం గడుపుతున్నారు. వర్షాకాలంలో గుడిసెల్లోకి వర్షపు నీటితోపాటు విష సర్పాలు కూడా వస్తుంటాయి. డ్రెయినేజీలు, సీసీ రోడ్లు లేవు. కనీసం విద్యుత్ కనెక్షన్ కూడా తీసుకునే పరిస్థితిలో ఆ కుటుంబాలు లేవు. ఈ కాలనీకి కొంత దూరంలో కొందరు వడ్డెర కులస్తులకు పక్కా ఇళ్లు ఉన్నాయి. వారు ఉండే ప్రదేశంలో కూడా వసతులు లేవు. కాలనీలో ప్రజలకు మౌలిక వసతులు కల్పించాలని, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల ఎంపికలో తమకు ప్రాధాన్యం ఇచ్చి ఆదుకోవాలని ఆ కాలనీ వాసులు కోరుతున్నారు.

ఇళ్లు కట్టించి ఇవ్వాలి



మా వడ్డెర కాలనీ ప్రజలు నిత్యం రాయి, మట్టిపని చేస్తూ రెక్కల కష్టంతోనే జీవనం సాగిస్తూ చాలీచాలని బతుకులు వెళ్లదీస్తున్నారు.. కాలనీలో సీసీ రోడ్లు, డ్రెయినేజీలు నిర్మించాలి. కాలనీవాసులందరికీ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూం ఇళ్లు కట్టించి ఇవ్వాలి.

–ముద్దం విజయ్, వడ్డెర సంఘం ప్రతినిధి

ప్రతిపాదనలు పంపాం



వడ్డెర కాలనీలో సీసీరోడ్లు, డ్రెయినేజీల నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరు కాగానే పనులు చేపడతాం. ఈ కాలనీలో అందరూ కూలీ పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ప్రభుత్వం అందించే గృహలక్ష్మి పథకంలో ప్రాధాన్యం ఇచ్చేలా ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్తా.

–కందాల భిక్షంరెడ్డి, ఒకటో వార్డు కౌన్సిలర్

బీఆర్ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటా


చిట్యాల : పార్టీలోకి ఆహ్వానిస్తున్న నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

చిట్యాల : బీఆర్ఎస్ పార్టీలో చేరిన నాయకులకు, కార్యకర్తలకు ఎల్లప్పుడు అండగా ఉంటానని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. చిట్యాల మండలం వెంబాయి గ్రామానికి చెందిన ఇరవై కుటుంబాలు మంగళవారం బీఆర్ఎస్ పార్టీ చిట్యాల మండల ప్రధానకార్యదర్శి కల్లూరి మల్లారెడ్డి, వెంబాయి గ్రామశాఖ అధ్యక్షుడు నక్క జానయ్య ఆధ్వర్యంలో నార్కట్‌పల్లిలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయానికి శక్తి వంచన లేకుండా పనిచేయాలని పార్టీ నాయకులకు సూచించారు. పార్టీలో చేరినవారిలో ఓర్సు దశరథ, ఓర్సు శంకర్, ఓర్సు రాజు, రాజయ్య తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆవుల అయిలయ్య, నాయకులు కొలను వెంకటేష్, బీఆర్ఎస్ గ్రామ ప్రధాన కార్యదర్శి గునగంటి యాదయ్య, ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షుడు పంగరెక్క ప్రసాద్, పంగరెక్క కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

నకిరేకల్ : మండలంలోని చందంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వంగూరి నర్సింహ మంగళవారం కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి తన అనచరులతో నకిరేకల్‌లో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఆయన వెంట పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

ఆయుష్మాన్ భారత్‌పై అవగాహన


అవగాహన కల్పిస్తున్న ఆరోగ్య మిత్రలు

నల్లగొండ : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆయుష్మాన్ భారత్, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్యశ్రీ పథకాలపై మంగళవారం నల్లగొండ సమీపంలోని గంధవారిగూడెంలో గల సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల జూనియర్ కళాశాలలో ఆరోగ్య మిత్రలు గోవింద్‌రెడ్డి, నరేష్ అవగాహన కల్పించారు. ఆయుష్మాన్ భారత్, ఆరోగ్యశ్రీ ద్వారా అన్ని రకాల చికిత్స పొందే అవకాశం ఉందని, రేషన్‌కార్డు తీసుకొని వస్తే చికిత్స పొందవచ్చని వివరించారు.

ఆశ కార్యకర్తలకు కనీసం వేతనం ఇవ్వాలి


నల్లగొండ టూటౌన్ : ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ఆశ కార్యకర్తలు


మునుగోడు : ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న ఆశ కార్యకర్తలు

నల్లగొండ టూటౌన్ : ఆశ కార్యకర్తలకు కనీస వేతనం నెలకు రూ. 18 వేలు ఇవ్వాలని, అర్హులైన వారికి సెకండ్ ఏఎన్‌ఎంలుగా పదోన్నతి కల్పించాలని కోరుతూ తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఆశ కార్యకర్తలకు పనిభారం తగ్గించాలని, పెండింగ్‌లో ఉన్న కరోనా అలవెన్స్‌లు ఇప్పించాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, పోలె సత్యనారాయణ, యూనియన్ నాయకులు టి. పార్వతమ్మ, గాదరి పూలమ్మ, నిర్మల, భిక్షమమ్మ, ఎల్లమ్మ, మల్లేశ్వరి, రేణుక, పద్మ, శైలజ ఉన్నారు.

ఎమ్మెల్యే కార్యాలయం ఎదుట ఆందోళన

మునుగోడు : గ్రామాల్లో ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉండి 18 ఏళ్లుగా వైద్యసేవలు అందిస్తున్న ఆశ కార్యకర్తలకు నెలకు రూ. 18 వేల వేతనం అందించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి సీహెచ్ లక్ష్మీనారాయణ కోరారు. మంగళవారం సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మునుగోడులో ఆశ కార్యకర్తలు ర్యాలీ నిర్వహించిన అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సేవలు అందించడంతోపాటు సర్వేలు, ఇతర అవసరాలకు ఆశ కార్యకర్తలతో వెట్టిచాకిరీ చేయించి కనీసం వేతనాలు అందించకపోవడం విచారకరమన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తాళం వేసి ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం డోర్‌కు అతికించారు. ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య, జేరిపోతుల ధనంజయ, యసరాని వీరయ్య, రమావత్ కవిత, జంపాల వసంత, పద్మ, సునీత, కవిత పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

నకిరేకల్ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల పిలుపునిచ్చారు. నకిరేకల్ సీపీఎం కార్యాలయంలో మంగళవారం జరిగిన పార్టీ మండల, పట్టణ కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేస్తూ సెప్టెంబర్ 1 నుంచి 10వ తేదీ వరకు మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ మర్రి వెంకటయ్య, మండల, పట్టణ కార్యదర్శులు రాచకొండ వెంకట్ గౌడ్, వంటిపాక వెంకటేశ్వర్లు, నాయకులు బహురోజు ఇందిర, చిన్నబోయిన నాగమణి, కొప్పుల అంజయ్య, ఆదిరాల దుర్గారావు, అక్కెనపల్లి సైదులు ఏర్పుల తాజేశ్వర్, పన్నాల శశికళ, నాగార్జున, భిక్షంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలి

చిట్యాల : మండలంలోని గ్రామాలన్నింటికీ ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని నకిరేకల్ నియోజకవర్గ బీఎస్పీ ఇన్‌చార్జ్ మేడి ప్రియదర్శిని డిమాండ్ చేశారు. మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో మంగళవారం ఇంటింటికీ బీఎస్పీ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడు గద్దపాటి రమేష్, మండల అధ్యక్షుడు గ్యార శేఖర్, జిట్ట నర్సింగరాజు, అన్నమళ్ళ సైదులు, భీంపాక సైదులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం


నల్లగొండ టూటౌన్ : ధ్యాన్‌చంద్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి


నకిరేకల్ : 2కే రన్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య


చిట్యాల : ధ్యాన్‌చంద్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

నల్లగొండ టూటౌన్ : జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా గాంధీ ఫ్యామిలీ, గాంధీజ్ఞాన్ ప్రతిష్టాన్‌సంస్థలు, ట్రస్మా ఆధ్వర్యంలో మంగళవారం నల్లగొండలోని ఎమ్మెల్యే నివాసంలో హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ చిత్రపటానికి ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత హాకీ క్రీడను విశ్వవ్యాప్తం చేసిన ఘనత ధ్యాన్‌చంద్‌కు దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు కందాల పాపిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు కోడి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి జి.వి.రావు, చెన్నయ్యగౌడ్, గంట్ల అనంతరెడ్డి, వెంకట్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, రాజ్‌కుమార్‌రెడ్డి, యానాల ప్రభాకర్‌రెడ్డి, మల్లయ్య, జహంగీర్ పాల్గొన్నారు.

క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించాలి

క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి జిల్లాకు పేరుప్రతిష్టలు తేవాలని ఉమ్మడి జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు బండారు ప్రసాద్ అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా మంగళవారం ఎన్జీ కాలేజీలో నీలగిరి ఫుట్‌బాల్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫుట్‌బాల్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్‌ను క్రీడాకారులు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఓరుగంటి శ్రీనివాస్, డాక్టర్ పుల్లారావు, కె. దాస్, ఎస్‌కె. హుస్సేన్, సునీత, ప్రశాంత్ బాబు, సురేందర్‌రెడ్డి, ప్రవీణ్ పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

రామగిరి(నల్లగొండ): జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఎన్జీ కళాశాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ధ్యాన్‌చంద్ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ఎన్జీ కళాశాల నుంచి ఇండోర్ స్టేడియం వరకు 2 కే వాకథన్ నిర్వహించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సయ్యద్ మునీర్, ఫిజికల్ డైరెక్టర్ కదారి మల్లేష్, లైబ్రేరియన్ ఏ.దుర్గాప్రసాద్, నరసింహ, డాక్టర్ వి.వి.సుబ్బారావు, చంద్రశేఖర్, నాగిరెడ్డి, వెంకటేశం, సుధాకర్, వేణు, ఎన్‌సీసీ క్యాడెట్లు పాల్గొన్నారు.

2కే రన్ ప్రారంభం

నకిరేకల్ : జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా నకిరేకల్‌లో స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన 2 కే రన్‌ను మంగళవారం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, కమిషనర్ బాలాజీ, అసోసియేషన్ అధ్యక్షుడు ఆదిల్, స్టేడియం అధ్యక్షుడు రాచకొండ శ్రీధర్, హెచ్‌డీఎఫ్‌సీ మేనేజర్ కిశోర్, సెంటినియల్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వంటిపాక సోమేష్, లిటిల్ సోల్జర్ ఫౌండేషన్ ప్రతినిధి బ్రహ్మదేవర నరేష్ తదితరులు పాల్గొన్నారు.

చిట్యాలలో..

చిట్యాల : పట్టణంలోని గ్రీన్‌గ్రోవ్ పాఠశాలలో మంగళవారం జాతీయ క్రీడా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా గిడుగు రాంమూర్తి చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ బండి వీణా అనిల్ రెడ్డి, ఏఓ పోలా గోవర్ధన్, పీఈటీ గంగాపురం రాము, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'గుత్తా' ను కలిసిన కంచర్ల


గుత్తాకు మొక్క అందజేస్తున్న కంచర్ల

నల్లగొండ టూటౌన్ : శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిని మంగళవారం నల్లగొండలోని గుత్తా క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. నల్లగొండ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా కంచర్ల భూపాల్‌రెడ్డిని సీఎం కేసీఆర్ ప్రకటించిన తరువాత గుత్తాను కలవడం ఇదే మొదటిసారి. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ రమేష్‌గౌడ్, యామ దయాకర్, బోనగిరి దేవేందర్ ఉన్నారు.

మానవ హక్కుల పరిరక్షణ కమిటీ అధ్యక్షుడిగా వెంకన్న

మర్రిగూడ : మానవ హక్కుల పరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన బట్టు వెంకన్న నియమితులయ్యారు. మంగళవారం హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ ఆర్‌వీ.లక్ష్మీ చేతుల మీదుగా వెంకన్న నియామకపత్రం అందుకున్నారు.

కోరినచోట పునరావాసం కల్పించాలి


ఆందోళన చేస్తున్న శివన్నగూడ భూనిర్వాసితులు

మర్రిగూడ : శివన్నగూడ రిజర్వాయర్‌లో ముంపునకు గురవుతున్న వారికి కోరిన చోట పునరావాసం కల్పించాలని కోరుతూ మంగళవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద భూనిర్వాసితులతోపాటు, ముంపు గ్రామస్తులు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా శివన్నగూడ భూ నిర్వాసిత పోరాట సమితి అధ్యక్షుడు వల్లపు కేశవులుగౌడ్ మాట్లాడుతూ శివన్నగూడ రిజర్వాయర్‌లో భూములు కోల్పోయిన ప్రతి భూ నిర్వాసితుడికి పూర్తిస్థాయిలో నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీతోపాటు, భూనిర్వాసితులకు, ముంపు గ్రామస్తులకు ఉప ఎన్నికలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేవిధంగా ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. గడుసు యాదయ్య, గిరి ఎల్లయ్య, బీమనపల్లి వెంకటయ్య, జంగయ్య, వెంకటేష్, ఖమ్మం జగన్, కేతావత్ పర్తి, దేవా, కొండయ్య, రాములు, సంకబుడ్డి శ్రీను, యాదమ్మ, రాములమ్మ పాల్గొన్నారు.

ప్రభుత్వం మొండి వైఖరి వీడాలి


కలెక్టరేట్ ఎదుట సమ్మె చేస్తున్న ఏఎన్‌ఎంలు

నల్లగొండ టౌన్ : రెండో ఏఎన్‌ఎంల పట్ల రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి వీడాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. సమ్మెలో భాగంగా 14వ రోజు కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 20 ఏళ్లుగా తక్కువ వేతనాలతో సేవలందిస్తున్న రెండో ఏఎన్‌ఎంలను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. కరోనా సమయంలో ప్రాణాలను పణంగా పెట్టి వైద్య సేవలు అందించిన విషయాన్ని ప్రభుత్వం మరవకూడదన్నారు. ఈ కార్యక్రమంలో డి.వెంకన్న, వి.లెనిన్, నర్సమ్మ, పద్మ, నాగమణి, హరిత, గీతారాణి, సరిత, అన్నపూర్ణ, శోభ, అండాలు, సౌజన్య, పద్మ, అండాలు, సరళ, సౌజన్య, విద్య, కవిత, నాగశ్రీ, పార్వతి, సుమతి, పద్మావతి, సుప్రియ, జ్యోతి, లలిత, నీలవేణి, అరుణ, సుమలత, శ్రీలత పాల్గొన్నారు.

దర్వేశిపురం ఆలయం వద్ద భక్తుల సందడి


కుంకుమార్చన చేస్తున్న మహిళా భక్తులు

కనగల్ : దర్వేశిపురం(పర్వతగిరి) శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవస్థానం వద్ద మంగళవారం భక్తుల సందడి నెలకొంది. శ్రావణ మంగళవారం కావడంతో భక్తులు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. కుంకుమార్చన పూజలు చేసి పుట్ట వద్ద పాలు పోసి నాగ పడిగ వద్ద మొక్కులు తీర్చుకున్నారు. పరశురాముడి విగ్రహం వద్ద మహిళా భక్తులు బోనాలతో వచ్చి నైవేద్యం సమర్పించారు. శివుడి విగ్రహం వద్ద ప్రమిదలు వెలగించి దీపారాధన చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, అర్చకులు, ధర్మకర్తలు తదితరులు పాల్గొన్నారు.

● ఆకట్టుకుంటున్న రాఖీలు



రాఖీ పండుగ సందర్భంగా జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డు, రామగిరి, క్లాక్ టవర్, సావర్కర్‌నగర్, దేవరకొండ రోడ్డు, ప్రకాశం బజార్లలో వివిధ రకాల రాఖీలు అమ్ముతున్నారు. డోరి రాఖీ, ఫ్యాన్సీ, మ్యూజికల్, లైట్, మెటల్, డైమెండ్, జెరి, టాయ్స్ రాఖీలు మార్కెట్‌లో అందుబాటులో ఉన్నాయి. మహిళలు, యువతులతో దుకాణాల వద్ద సందడి నెలకొంది.

– సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్ నల్లగొండ









హామీలు అమలు చేయాలి

కట్టంగూర్, కేతేపల్లి, మునుగోడు, మర్రిగూడ : ఎన్నికలకు ముందు బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ టీడీపీ నాయకులు మంగళవారం కట్టంగూర్ కేతేపల్లి, మునుగోడు, మర్రిగూడ తహసీలార్లకు వినతిపత్రాలు అందజేశారు. టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య యాదవ్ , యాతాకుల అంజయ్య, భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ అధికారి ప్రతినిధి నక్క రాంబనేష్, దోమల వెంకటయ్యయాదవ్,ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గద్దపాటి వెంకటేశ్వర్లు, బూరుగు తిరుమలేష్‌గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి నందకుమార్ తదితరులు పాల్గొన్నారు.

పంట చేల పరిశీలన

చండూరు : మండల పరిధిలోని శిర్దేపల్లి గ్రామంలో పత్తి, వరి పంట పొలాలను మంగళవారం ఏఓ మల్లేశం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు. స్మార్ట్‌ఫోన్ ఉన్న ప్రతి రైతు క్రాప్ దర్పన్ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకుని యాప్‌లో సూచించిన విధంగా తెగుళ్లు, చీడపీడలను గుర్తించి నివారణకు తగిన పురుగు మందులను వాడాలన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారి నాగార్జున, రైతు బంధు సమితి గ్రామ అధ్యక్షులు సిద్దగోని నగేష్ బొల్లం శ్యామ్‌సుందర్, రైతులు పాల్గొన్నారు.

గిడుగు రామ్మూర్తికి నివాళి

రామగిరి(నల్లగొండ): తెలుగు భాష ఎంతో గొప్పదని ఎన్జీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సయ్యద్ మునీర్ అన్నారు. గిడుగు రామ్మూర్తి జయంతిని పురస్కరించుకొని తెలుగు భాషా దినోత్సవాన్ని స్థానిక ఎన్జీ కళాశాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సయ్యద్ మునీర్ మాట్లాడుతూ తెలుగు భాషను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. తెలుగు శాఖ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కృష్ణ కౌండిన్య మాట్లాడుతూ గిడుగు రామ్మూర్తి గొప్ప భాషావేత్త అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ వి.వి.సుబ్బారావు, డాక్టర్ ఎన్.దీపిక, లవీందర్‌రెడ్డి, డాక్టర్. వి.శ్రీధర్, జి.గోవర్ధనగిరి, డాక్టర్ టి.సైదులు, ఎస్.ప్రభాకర్, ఎం.లింగస్వామి, బి.రమ్య తదితరులు పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న ఎన్జీ కళాశాల సిబ్బంది